# పరీక్ష

ఎమ్.డి. సౌజన్య



"ఏమండోయ్! త్వరగా వెళ్లి నర్సుని పిలుచుకురండి! అమ్మాయికి పురుడొచ్చేట్టుంది!" అంది, పార్వతమ్మ కంగారు కంగారుగా.

టేబిల్ మీద లాంతరు వెలుతురులో, 'షేక్స్పియర్' నాటకం మీద 'బ్రాడ్లీ' అనే పండితుడు వ్రాసిన విమర్శ రెండు పేజీలు కూడా పూర్తి చేయలేక పోయానే అనే బాధతో, భార్య పార్వతమ్మ వైపు చూశాడు రామనాథం మాష్టారు.

ఆ చూపులో అసహాయత, బడలిక, విసుగు, కోపం— అన్నీ మిళితమై వున్నాయి!

"పద వస్తున్నాను!" అంటూ లేచాడు. కాని పుస్తకం ఇంకా చేతిలోనే వుంది— విలువైన పుస్తకం అది!

"షేక్స్పియరు — తనే స్వయంగా తన నాటకాలమీద పరీక్ష వ్రాసినా, 'బ్రాడ్లీ' పండితుడి అభిప్రాయాలు తన వ్యాసాల్లో వ్రాయనిదే పాసు మార్కులు రావు!" అంటుంటారు విమర్శకులు.

బి. ఏ. పరీక్షకు— ఇంగ్లీషు పేపర్లో 'మేక్బెత్' నాటకం ఒకటి, 'ట్వెల్త్ నైట్' మరొకటి!

రామనాథం, అవి రెండూ కొనటం కొన్నాడుగాని, ఒక్కసారి అవి పూర్తిగా చదివే వీలే చిక్కలేదు!

ఇక ఆ పుస్తకాలమీద 'బ్రాడ్లీ' పండితుడి విమర్శ చదివే వీలెక్కడ!

'రేపు' – 'రేపు'— అనుకుంటూ వాయిదాలు వేసివేసి, చివరికి తెల్లవారితే పరీక్షవగా, తెల్లవారుఝామున నాలుగింటికి పుస్తకం తెరిస్తే— తీరా యిప్పుడు— అమ్మాయికి పురిటి నొప్పులు!

రామనాథానికి చాలా సార్లు— తనకూ— షేక్స్పియర్ నాటకం 'మేక్బెత్'లోని మేక్బెత్‌కు దగ్గిర పోలికలున్నాయనిపించింది!

ఏదో మానవాతీత శక్తులు చెప్పిన జోశ్యాన్ని నమ్మి, అత్యాశతో ఒక తప్పుచేసి, అది సరిదిద్దుకునే శక్తి లేక అనేక తప్పులు చేసి చేసి చివరికి తన జీవితమే దుఃఖాంతం చేసుకుంటాడు మేక్బెత్!

చివరిక్షణం వరకు అతనిలో ఆశ చావదు! ఏదో అద్భుతం జరుగుతుందని, తనకు చావు లేదని, తన నెవరూ ఏమీ చేయలేరని, అతని నమ్మకం!

అలాగే రామనాథానికీ ఓ జ్యోతిష్కుడు "మీరు గ్రాడ్యుయేట్ అయి, హెడ్ మాష్టరూ అవుతారు! ..." అంటూ జోశ్యం చెప్పాడు!

అంతే — తన విషయంలో అదెంత అసాధ్యమో తెలిసి కూడా — మొదటిసారి బెనారస్ యింటర్‌కి ప్రైవేట్ కేండేట్‌గా పరీక్ష ఫీజు కట్టి తనో పెద్ద తప్పు చేశాడు —తప్పటడుగు వేశానని తరువాత తెలుసుకున్నాడు!

రామనాథం ఓ పల్లెటూళ్లో వారాలు చేసుకొని ఎస్. ఎస్. ఎల్. సి. వరకు చదువుకున్నాడు.


ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష వ్రాయటానికి మేనమామ గారి వూరెళ్ళాడు, ఒక వారం ముందుగా!

కాని ఆరోజే అతనికి జ్వరం వచ్చి, అది దిన దిన ప్రవర్ధమానమై టైఫాయిడ్ అయి కూర్చుంది. ఆ జ్వరంలోనే పరీక్ష ఎలాగో అయిందనిపించాడు. ఏదో సిలబస్‌లో లేని ప్రశ్నలిచ్చారని ఆయేడు మోడరేషన్‌లో చాలామందిని పాసు చేయటంతో, రామనాథం కూడా పాసయ్యాడు.

ఇక సెకండరీ గ్రేడ్ టీచరు ట్రెయినింగ్

దావా పిల్సు REGD.
వాడండి ముఖ్యంగా అలస్యమైన,
క్రమముగాకాక పోయిన, బాధతో కూడిన,
లేక ఆగిపోయిన బహిష్టుకు
సుఖసంతోషసు ఆరోగ్యములను ఎల్లపుడు కలిగించుటకు
SEALED PACKING, 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
Mfrs. SEENU & Co., MADRAS-21

WHEN NATURE FAILS
New మరింత ఎత్తు, పొడుగు కాగలరు
H Super (2 నుండి 8 అం. వరకు పూచీ)
eight (For Super Heightness)
మీరూ పొడుగు పెరగదలచుకుంటే ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మా హైటెక్స్ HYTEX ఔషధాన్ని వాడండి. వయోపరిమితి లేదు. స్త్రీలు, పురుషులు కూడా పుచ్చుకోవచ్చు. HYTEX is a great name and meant for popular people.
I Phail (20 T A B S.) Rs 7-50 advance By M O 3 Phails (60Tabs) Rs. 15/ money order by advance
M/s VICTORIA COMMERCIAL COY.,
Beat No. 1. Ambala Cantt-133001 (N.I.)
Corresponding English (AMW/3/79)



ఎలక్ట్రానిక్ వాచీలు
ఖచ్చితమైన సమయం
తేదీ, నెల, అలారం మోడల్స్
రు 410 నుండి
సేలు & సర్వీసు
సోనో విజన్
ఏలూరు రోడ్, విజయవాడ 2.
బడ్జెట్ ముందు ధరలకే కొద్ది స్టాకు మాత్రమే కలదు.
SUVARNA

బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!
స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి
లోధ్ర
75 సంవత్సరములకు పైగా
సుఖజీవనమునకు
లోధ్ర టానిక్ను
వాడిన స్త్రీలు ఎందరో
ఉచిత వైద్య సలహాకు
ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు
ఈ కూపన్ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.
పేరు ______
విలాసము: ______
______ PIN ______


కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14
ఏజంట్లు: శీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికిందరాబాద్ —

# పరీక్ష

పరీక్షలు రేపనగా పిచ్చికుక్క కరిచింది.

పిచ్చికుక్క కరిచిన బాధకంటే బొడ్డు చుట్టూ పద్నాలుగు ఇంజెక్షన్ల భయం అతన్ని మరీ కలవరపరచింది.

అయినా రామనాథం పరీక్ష [illegible] రాస్తూనే వున్నాడు. రోజూ ఇంజెక్షను చేయించుకుంటూనే వున్నాడు. ఒక ప్రక్క జ్వరంతో బాధపడుతూనే వున్నాడు.

ఇక బెనారస్‌లో ఇంటర్ పరీక్షలు ప్రైవేటుగా వ్రాయటానికి ఫీజు కట్టేప్పుడు- భయపడుతూనే ఫీజు కట్టాడు.

పరీక్షంటే ఒక ప్రక్క భయం. జోశ్యం నిజమై హెడ్మాష్టరుగిరీ తప్పక తనకే దక్కుతుందని ఆశ ఆనందం! ఆ భావన వచ్చినప్పుడల్లా కలిగే పులకరింత!

మొదట సెలవ్ దొరకడం ఒక గగనమై పోతే- ఇక రానూ పోనూ చార్జీలు ఒక బ్రహ్మ ప్రళయమైంది.

సమయానికి పార్వతి తన పుట్టింటి వాళ్ళు ఎప్పుడో పెళ్ళికి చేయించిన వస్తువుల్లో మిగిలిన అర సవరసు వుంగరం ''అవసరానికి తప్పదు అమ్మండి!'' అంటూ ప్రోత్సహించడంతో అవీ అమ్మక తప్పలేదు.

అయితే చుట్టుపు ప్రక్క ఏదో ముఖ పరిచయముండి, ఆంధ్ర ప్రాంతవాడని ఒక మిత్రుడి రూములో దిగిన మూడో రోజున దొంగలు పడ్డారు.

ఆ పడ్డవాళ్ళు ఒక్క రూములో పడకుండా ఒకేసారి మూడు రూముల్లో పడ్డారు.

ఫలితంగా పోలీసుల కేసు, చార్జిషీట్లు తగాదారి, సంతకాలు, సాక్షుల కంప్లయింట్ పోలీసు స్టేషను చుట్టూ ప్రదక్షిణ! మధ్యాహ్నం రెండింటికి పరీక్ష కావటంతో ఆ రోజు ఉదయం చదివిందే దక్కుదల. ఫలితంగా గ్రూపులో కొంత మిగలటం, అది క్రిందామీదా పడి పూర్తి చేసేప్పటికి ఓ పంచవర్ష ప్రణాళికా కాలం పూర్తి కావటం, యిట్టే జరిగిపోయాయి.

ప్రతి పరీక్షా తనకో జీవిత పరీక్ష కావటం అయినా అది ఏదో విధంగా అయిందనిపించి తను ప్రతిసారీ గట్టున పడుతుండటంతో— 'హెడ్మాష్టరు తప్పకుండా అవుతాను'— అనే ఆశ ఆయనను విడిచిపెట్టకుండా పీడి

స్తున్నది— ప్రతిసారి పరీక్ష ఫీజు కట్టి స్తున్నది.

ఈ బి. యే. పరీక్షకు ఏ ముహూర్తాన పరీక్ష ఫీజు కట్టాడో పుస్తకం తెరవబోతే ఏదో అవాంతరం.

ఒక ఆదివారం ఫ్లూజ్వరం, ఒకసారి ఏలిక్షను డ్యూటీ, మరోసారి డి. ఇ. ఓ. ఇన్‌స్పెక్షను, ఒకసారి పండక్కి కూతురూ — అల్లుడూ పిల్లా పాపలతో వచ్చి, ఒకసారి మిత్రుడి కొడుకు పెళ్ళికి పొరుగూరు ప్రయాణం— ఇలా ఏదో చదవాలని వార మంతా ఎదురుచూసిన 'ఆదివారం' వచ్చిందీ వెళ్ళిందీ తెలియనంతగా, వెళ్ళిపోయేది. మళ్ళీ ఆదివారం మీద కొండంత ఆశ, ఏదో చదవాలని, ఎంతో నోట్సు తయారు చేయాలని అత్యాశ.

రోజూ పొద్దుటే రెండు బ్యాచులు ట్యూషన్లు చెప్పుకుంటేనే కాని పొయ్యిలో పిల్లి లేవదు. వారానికి మామూలుగా యిరవై నాలుగు పిరియడ్లు కాక, ఎక్స్‌ట్రా పిరియడ్లు, కాంపోజిషన్లు — ఫలితంగా రోజుకు వంద పొర్షన్లా ఆదివారం గుర్తు కొస్తుంది. ఆ రోజు ఎంతో సుఖపడి పోదామని ఆశ.

ఇక బి. యే. పరీక్షలకు ఫీజు కట్టినప్పటి నుంచి క్లాసు పుస్తకాలతో పాటు 'షేక్‌స్పియర్' రెండు నాటకాలూ వెంట పెట్టుకుని పిల్లి పిల్లల్ని తిప్పినట్టు తిప్పుతున్నాడు! అయితే అవి చదవటం అటుంచి, తెరచిన పాపాన పోలేదు. అయినా ఎప్పుడో అప్పుడు చదవాలని, చదవగలనని ఆశ!

రేపు — రేపు — అనుకుంటూండగా, పురుడికి పెద్దమ్మాయి పద్మ వచ్చింది.

మూడు కాన్పులు సక్రమంగా అయినా, ఏ కాన్పుకాకాన్పుకు భయమే.

రేపు పరీక్షనగా, పద్మకు నెప్పులు ప్రారంభమయ్యాయి. ఆ రాత్రి డాక్టరమ్మ పరీక్షించి "ఇంకో రెండు రోజులవరకూ ఆగాల్సివస్తుంది" అంది.

కాని ఇంతలో అర్ధాంతరంగా, సరిగా పరీక్ష ఇంకా నాలుగు గంట లుందనగా పురిటి నొప్పులు! "ఏం చేస్తాం! కానీ— ఎలా జరగ వలసింది అలా జరుగుతుంది!" అనుకున్నాడు రామనాథం, నర్సు యింటికి పరుగెత్తుతూ.

ఆ నర్సుని బ్రతిమాలి, రిక్షాలో ఎక్కించి యింటికి చేరుకునేప్పటికి "ఏమండోయ్! అమ్మాయికి పండంటి బాబు పుట్టాడు!" అంది పార్వతమ్మ సంతోషంగా భర్తకు ఎదురొచ్చి.

రామనాథానికి ఎంతో సంతోషం వేసింది. కాని— పదీ పరకా దక్కకుండా పోయాయే అని నర్సు ముఖం చిన్నబోయింది! ఆమె వచ్చిన రిక్షాలోనే ఓ అయిదు పుచ్చుకొని వెళ్ళిపోయింది.

కూతురికి ముగ్గురు ఆడపిల్లల తరువాత మగపిల్లవాడు కలిగినందుకు, తాతయ్యగా రామనాథం సంతోషించాడు!

కాని— ఇంకా బి. య్యే. పరీక్ష, ఇంగ్లీషు పేపరు వ్రాయటానికి అరగంటే టైముంది! పైగా త్వరగా వెళితేనేకాని వూరికి దూరంగా వున్న కాలేజీ, టైంలో చేరు కోవటం సాధ్యంకాదు!

"పరీక్ష వ్రాయటానికి వెళతాను పార్వతీ!" అన్నాడు భార్యతో.

"వెళ్ళిరండి!" అంది— బజారుకు వెళ్ళి రండన్నంత తేలిగ్గా.

సరిగ్గా ఫస్ట్‌బెల్ కొట్టేటయానికి హాల్లో ప్రవేశానికి అనుమతిస్తారు.

ఈ లోపు తనదే రూమో వెతుక్కోవాలి.

ఒక ప్రక్క పావుగంట ఒకసారి టైంవుంటే 'బ్రాడ్లీ' విమర్శచదువుదామని వుంది రామనాథానికి కానీ, టైమేదీ!

పైగా ఇంగ్లీషు పరీక్ష! పైగా అలవాటులేకపోవటంతో వ్రాసేప్పుడు స్పీడూ రాదు! ఇక అరగంట దాటితే అసలు హాలులోకే రానివ్వరు!

అందుకే హాల టికెట్‌తో రూము పద మూడు వెతుక్కుంటూ వెళ్ళాడు; ఏడో బెంచీ — నెంబరు మూడు మూళ్ళు ఏడు రెండ్లు!

"హమ్మయ్య! హాలులోకైతే వచ్చాను! అసలేం చదివానని వ్రాయగలను! ఏదో జన రల్‌గా— అంకా గెస్ అండ్ గాస్ — గ్రామరు తప్పులు లేకుండా వ్రాయగలను! ఏ పుణ్యాత్ముడో దయతలిస్తే పాసుమార్కులే కాని — క్లాసు మార్కుల ... ప్చ్!" అనుకున్నాడు.

పరీక్ష ఫీజుకట్టి నాలుగు నెలలైనా, నాలుగు గంటలు చదవటానికి వీలుచిక్కలేదు కాదు. ఏం వ్రాస్తాడు!


ఇంతలో వాచర్ వచ్చాడు.

అందరూ లేచి నిలబడ్డారు గౌరవ సూచకంగా.

తనూ లేచి నిలబడ్డాడు.

మొహం... ఎక్కడో... అరె! బాగా పరిచయమున్న మొహం... అరె.. ఇతను క్రిస్టఫర్— నా వోల్డ్ స్టూడెంట్— ఎమ్. ఏ. చదివి లెక్చరర్ అయినట్టు న్నాడు... నా స్టూడెంట్స్ వాచర్‌గా వుండగా, నేను పరీక్ష వ్రాయటం! నిజంగా ఇదో వింతనుభవమే అనుకున్నాడు రామ నాథం.

"ప్లీజ్— మీ హాల్‌టికెట్స్‌తీసి సిద్ధంగా





# వంటలు

## కాకరగుండ

కావలసిన వస్తువులు :— కాకరకాయలు అర కే. జి., నూనె 50 గ్రా., తెల్లపప్పు 100 గ్రా., ఎండు మిర్చి 200 గ్రా., జీలకర్ర ఒక టేబుల్ స్పూన్, ఉప్పు తగినంత.

తయారుచేయు విధానం :- కాకరకాయను గలగలలాడేవరకు ఎండబెట్టి, తర్వాత దాన్ని బాగా దంచి గుండ చేయవలెను. దంచిన గుండను జల్లించి; అందులోని పెచ్చు, ఆకు కాడలను తీసివేయవలెను. ఎండు మిర్చి; జీలకర్ర, తెల్లపప్పు, ఉప్పుతో పాటుగా నూనెలో వేయించాలి. ఆ నూనెలో వేగుతున్న సమయంలో కాకరాయ గుండనుకూడా అందులో కలిపి వేయించాలి. దీన్ని కాకర పొడి అని కూడా అంటారు. అన్నంలో కలుపుకుని తింటారు. ఇది తినడానికి చేదుగా ఉన్నప్పటికీ ఆరోగ్యరీత్యా చాలా మంచిది. ఋష్యాగున్నవారు దీనిని సాంబారులోనూ, చారులోనూ వేసుకోవచ్చు.

—శ్రీమతి ప్రభావల్లిబాబు.

## గోధుమ సున్నుండలు

కావలసిన వస్తువులు :- గోధుమలు ఒక కిలో. పంచదార ఒక కిలో. నెయ్యి అరకిలో.

చేయవలసిన విధానము :- ముందు గోధుమలు దోరగావేయించి, పంచదారకలిపి మెత్తగా విసిరికొనవలెను. కాగిన నెయ్యి, సున్నికలిపి కావలసిన సైజులో ఉండలు చుట్టుకొన వలెను. ఇవి చాలా రోజులు నిల్వవుండును. ఇది పిల్లలకు ఆరోగ్యకరమైన వంట.

— పి. ఛాయ

## పిలకడదుంపలతో గులాబ్జామ్

కావలసిన వస్తువులు :- కిలో పిలకడ దుంపలు, కిలో పంచదార, అరకిలో నూనె, సంద్రగాములు మైదాపిండి.

తయారుచేయు విధానం :— దుంపలు మెత్తగా ఉడకనిచ్చి చల్లారగానే తోలు తీసి వేయాలి. నీళ్ళు చల్లకుండా, ఉడికిన దుంపలను రోటిలోవేసి దొక్కుకోవాలి. మెత్తగా ముద్దలాగా అవుతుంది. ఈ ముద్ద లోనే మైదాపిండివేసి బాగా కలుపుకోవాలి. ఈ విధంగా కలిపిన పిండినుంచి మనకు కావలసిన షేపులో ఉండలు చేసుకొని ఉంచు కోవాలి. బాణలిలో బాగాకాచిన నూనెలో ఈ ఉండలను వేయించాలి. పంచదారను జారుడు పాకంగావేసి ఉంచుకుని వేయించిన ఉండలను పాకంలో వేసి తీసేయాలి. ఇప్పుడు బజార్లో దొరికే గులాబ్జాం పొడరుతో చాలామంది చేస్తున్నారు. కానీ పిలకడదుంపలతో గులాబ్జాం చాలా చవుకగా, తక్కువ ఖర్చుతో తయారవుతుంది.

— ఎ. మహాలక్ష్మి

---

## పరీక్ష

వుండండి. చెకప్ చేయాలి. ఎవరూ ఏ విధ మైన అప్పువికాని, ప్రాతవికాని పెట్టర్ తెలేదుకదా! ఫ్లయ్యింగ్ స్క్వాడ్ వస్తుంది. తరువాత మీ యిష్టం'' అంటూ హాల్ టికెట్స్ చెక్ చేస్తున్నాడు.

రాఘునాథానికి అప్పుడే గుర్తొచ్చింది, క్రిస్టఫర్ తనను అంత బాగా జ్ఞాపకముండ టానికి కారణమేమిటో.

అతను పరీక్షహాల్లో కాపీ చేస్తుండగా ఒకసారి తనే పట్టుకొని వార్నింగ్ యిచ్చి వదిలేశాడు.

ఇప్పుడు అతను లెక్చరర్గా అందరికీ చెప్పంగులుస్తున్నాడు కాపీలు చేయవద్దని.

ఆన్సర్ షీట్స్ ఇచ్చారు.

అందరూ నెంబర్లు వేస్తున్నారు.

ఒక్క రెండు రోజులు విమాత్రం చదివున్నా తను ఎంతో బాగా పరీక్ష వ్రాయగలిగి వుండేవాడు. ప్చ్! టైం లేకపోయింది.

ఇక క్వశ్చన్ పేపర్ తీసుకుంటుంటే రామనాథం చెయ్యి వణికింది.

''ఏం వ్రాయగలను?'' అనుకుంటూ భయం భయంగా ప్రశ్నలు చూశాడు. ఒక్క ప్రశ్నా అర్థం కాలేదు.

''ఇదేమిటి! ఒక ప్రశ్నా అర్థం కావటం లేదు. ప్రశ్నలన్నీ గమ్మత్తుగా— తమాషాగా ఎప్పుడూ చదివినట్టే లేదు! అసలు ప్రశ్నలే అర్థం కావటం లేదు. ఇంకా ఇవేం వ్రాయ గలను! లాభం లేదు కాపీ అన్నా కొట్టాలి— లేక పరీక్షన్నా మాను కోవాలి. క్రిస్టఫర్ని తను గుర్తించినా, తనను గుర్తించనట్టే ప్రవర్తిస్తున్నాడు.

అయినా, పది మందికి ఆదర్శంగా నిలవ వలసిన అధ్యాపకుడు 'తను కాపీ చేస్తూ పరీక్ష వ్రాయటమా!''

ఛీ! ఛీ! ఏమిటి ఇలాంటి ఆలోచనలొస్తున్నాయ్! ఇంతలో ఒక అమ్మాయి లేచి ''ఇదేమిటిసార్ హిస్టరీ పేపరిచ్చారు! మాకు ఇవ్వాళ ఇంగ్లీష్ పేపరు!'' అంది.

వాచరు గబగబా వెళ్ళి టేబిల్ మీది పేపర్లన్నీ తిరగేశాడు.

ఇంతలో నలుగురైదుగురు లేచి నిలబడి ''ఔను సార్! ఇవ్వాళ ఇంగ్లీషు పేపరు—మరి మీరేమో హిస్టరీ పేపరిచ్చారు!'' అన్నారు.

ఇంతలో ప్రిన్సిపాల్ వచ్చి ''ఇక్కడా హిస్టరీ పేపరే ఇచ్చారా—ఇంగ్లీషు పేపరు బదులుగా!'' అన్నాడు, కంగారుగా.

''ఔను సార్! ఇక్కడా హిస్టరీయే ఇచ్చారు అవే నాకు బండిల్ కట్టి యిచ్చారు! కాని ఇవ్వాళ ఇంగ్లీషు పేపరట'' అన్నాడు.

''అయితే సరేలెండి! ఇది యూనివర్సిటీ వాళ్ళ మిస్టేక్! పైన బండిల్ మీద 'ఇంగ్లీషు' పేపర్ ఒకటి అని వుంది. కాని లోపల ప్యాకెట్లో 'హిస్టరీ' పేపరుంది. యూనివర్సిటీకంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్కి ట్రంకాల్ చేద్దాం. అక్కడి నుంచి రిప్లై వచ్చేవరకు స్టూడెంట్స్ని బయటికి పంపకండి'' అన్నాడు.

''అయితే ఇంగ్లీషుపరీక్ష ఇవ్వాళజరగదు. పరీక్ష పోస్ట్పోన్ చేయటం ఖాయం'' అన్నా రెవరో.

కష్టపడి చదివిన వాళ్ళకి పరీక్ష పోస్ట్ పోన్ చేయటంవల్ల ఎంత యిబ్బందో— ఎంత డిప్రెషన్ ఫీలవుతారో, పరీక్షలకు ప్రిపేర్కాని వాళ్ళకు అంత ఆనందంగా రిలీఫ్గా ఫీలవుతారు.

**తను వ్రాయవలసిన పరీక్ష వివరికి ఏదో విధంగా అప్పటికి తప్పిపోయినందుకు రామ నాథం సంతోషించాడు! కాని రేపటి సంగతి ఇప్పుడెలా చెప్పటం!**